# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.13/2018 తేది.18-09-2018

కామ్రేడ్,

3వ వేజ్‌రివిజన్‌పై అధికారికంగా సమావేశాలు జరిగినవి. (09-08-2018, 27-08-2018, 10-09-2018 మరియు 14-09-2018) తేది. 10-09-2018న మేనేజ్‌మెంట్ రెండు యూనియన్‌లకు తమ ప్రపోజల్స్‌ను ఇచ్చినారు. దానిపై వేజ్ కమిటి సభ్యులు ఎన్.ఎఫ్.టి.ఇ. ఆఫీసులో 11-09-2018న ప్రతి స్కేల్ యొక్క పరిస్థితిపై చర్చించినారు. దానిలో ముఖ్యంగా ఏ క్యాడర్ వారికి కూడా స్టాగినేషన్ వలన అన్యాయం జరుగవద్దని కూలం కషంగా చర్చించినారు. మేనేజ్‌మెంట్ 10-09-2018న ఇచ్చిన ప్రపోజల్స్ చూసిన తర్వాత స్టాగినేషన్ రాదని సూచన ప్రాయంగా అభిపాయపడ్డారు. 14-09-2018న జరిగిన సమావేశంలో మేనేజ్‌మెంట్ 10-09-2018న ఇచ్చిన స్కేల్స్‌పై యూనియన్‌లు అంగీకారం తెలిపినవి. కావున 3వ వేజ్ రివిజన్ సమస్య ఒక కొలిక్కి రాబోతుంది. తేది. 10-09-2018న మేనేజ్‌మెంట్ ఇచ్చిన స్కేల్స్ ప్రపోజల్స్ మన వెబ్‌సైట్‌లో యున్నవి. వాటిని పరిశీలించాలి. తేది.14-09-2018న జరిగిన సమావేశము తర్వాత ఒక వారం వేచి చూడాలని యూనియన్‌లు నిర్ణయానికి వచ్చినవి. కారణం ఈ మధ్యలో ఇంకేమైనా ఎవరికైనా ఏమైనా స్టాగినేషన్ సమస్యలు వస్తాయే మోనని అభిప్రాయపడ్డారు. ఈ మధ్యకాలంలో స్టాగినేషన్ వస్తుందని ఎవరికైనా అనుమానం యుంటే సి.హెచ్.క్యూ.కు తెలియచేయాలని కోరారు. ఆ తర్వాత అంటే 28-09-2018న ఒప్పందపై సంతకాలు జరుగుతవి. ఈ మధ్యలో అంటే 25-09-2018 రెండు యూనియన్‌లు ఎన్.ఎఫ్.టి.ఇ. ఆఫీసులో కలిసి అలవెన్సెస్ పై చర్చించగలరు. వేజ్ రివిజన్ ఒప్పందము తర్వాత బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ / బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు ఆమోదము పొందిన తర్వాత డి.ఒ.టి.కి వెళ్ళుతుంది. ఫిట్‌మెంట్‌పై అనవసరంగా రాద్ధాంతము చేస్తున్నారు. అది 15% గానే యుంటుంది. డి.ఒ.టి. నుండి "ఎస్" అనిపించుకుంటే వేజ్ రివిజన్ వస్తుందని గుర్తించాలి. దానికై యూనియన్లు అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి

2. కేరళ రాష్ట్రంలో వరదబీభత్సము వల్ల చాలా నష్టము కలిగింది. ప్రధాన కార్యదర్శి పిలుపు మేరకు ఎన్.ఎఫ్.టి.ఇ. స్వయంగా విరాళాలు సర్కిల్‌ల నుండి సేకరించి ఇవ్వాలని నిర్ణయించారు. దానికి అనుగుణంగా తెలంగాణ సర్కిల్ యూనియన్ రూ. 10,000/-లు విరాళంగా ఇచ్చింది.

3. హైదరాబాద్ జిల్లా 13వ కార్యవర్గ సమావేశము తేది. 11-09-2018న కా॥ విఠల్ గారి అధ్యక్షతన యూనియన్ ఆఫీసు ఆవరణలో జరిగింది. దానికి రాష్ట్ర అధ్యక్షులు కా॥ టి. నరేందర్ గారు మరియు సహాయ సర్కిల్ కార్యదర్శులు, ఉపాధ్యక్షులు హాజరైనారు. కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి జిల్లా ఆర్గనైజేషన్ మరియు సమస్యలపై మాట్లాడినారు. వారు జిల్లా యూనియన్ తరఫున కా॥ పి. పరంజ్యోతి సర్కిల్ కోశాధికారి గారి పదవి విరమణ సందర్భముగా ఘనంగా సన్మానించారు. వారితో పాటు (4) కామ్రేడ్‌లను కూడా సన్మానించారు. సర్కిల్ యూనియన్ తరఫున వారికి బొకే, శాలువలతో సన్మానించడము జరిగింది. కా॥ వి.కె. ముత్తు గారి వందన సమర్పణతో సమావేశము ముగిసింది. ఈ సమావేశానికి 200 మందికి పైగా సభ్యులు హాజరైనారు.

4. 28-01-2018న జె.ఇ. పరీక్ష జరిగింది. చాలా తక్కువ సంఖ్యలో అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు. దానికి కారణాలు చాలా ఉన్నవి. కేంద్ర యూనియన్ దీనిని సంబంధిత అధికారులతో పలు దఫాలుగా చర్చించి, వన్‌టైమ్ రిలాక్సేషన్ ఇప్పించినది. దాని ఫలితాలు తొందరలో విడుదల కాగలవు. ఈ విషయములో సర్కిల్ యూనియన్ ఎన్ని వివరాలు చెప్పినా కొందరు వినడము లేదు. ఇది సరియైన పద్ధతి కాదని మనవి. ఫలితాలు వచ్చిన తర్వాత తిరిగి పరీక్ష త్వరగా జరిపించుటకు కూడా ప్రయత్నిస్తున్నది.

5. ఎ) ఓపెన్ యూనివర్సిటీల నుండి డిగ్రీ పరీక్ష పాసైన వారు టి.టి.ఎ. పరీక్షలో కూర్చుని ఉత్తీర్ణులైనారు. కానీ వారికి ప్రమోషన్లు రాలేదు. దానిని కేంద్ర యూనియన్ సహకారంతో హైదరాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వారికి ప్రమోషన్లు ఇప్పించుటము జరిగినది. కేంద్ర యూనియన్‌కు కృతజ్ఞతలు. ఆర్డర్ నెం. 211-13/2018-ఎస్టాబ్లిష్‌మెంట్-III తేది. 10-09-2018.

బి) కేంద్ర యూనియన్ కార్యవర్గ సమావేశములు అక్టోబర్ నెలలో 24, 25 తేదీలలో హరిద్వార్ (ఉత్తరకాండ్) పట్టనములో జరుగును. వచ్చే వారు ముందుగా తెలియజేయాలి. లేనిచో వసతి సౌకర్యాలు దొరకడం కష్టం. డెలిగేట్ రుసుము రూ.1000/-లుగా నిర్ణయించారు.

6. ఎల్.జె.సి.ఎం.లో చర్చించే సమస్యలు సెక్రటరీస్ స్టాఫ్ సైడ్ గారు లీడర్ స్టాఫ్ సైడ్‌తో చర్చించిన తర్వాత మేనేజ్‌మెంట్‌కు ఇవ్వాలి. కౌన్సిల్ చైర్మన్ గారు కూడా అజెండా ప్రతిని లీడర్ స్టాఫ్ సైడ్‌కు కూడా ఇవ్వాలని కార్పొరేటు ఆఫీసు తెలియజేసింది. ఆర్డర్ నెం.బి.ఎస్.ఎన్.ఎల్./39-2/ఎస్.ఆర్./2018, తేది. 07-09-2018.

7. ఏ ఉద్యోగిపైననూ కోర్టులో కేసు ఉన్నచో, డిపార్టుమెంట్ ద్వారా కూడా ఎంక్వైయిరీ నిర్వహించవచ్చునని కార్పోరేట్ ఆఫీసు తెలియజేసింది. ఎల్.ఆర్. నెం. 29-3/2018-వి.ఎ, తేది. 07-09-2019.

8. ఎన్.ఇ.4 నుండి ఎన్.ఇ. 6 వరకు స్కేళ్ళలో నున్న ఉద్యోగులను జాయింట్ టెక్నీషియన్ (టెలికం), జాయింట్ టెక్నీషియన్ (ఎలక్ట్రికల్), జాయింట్ టెక్నిషియన్ (సివిల్), జాయింట్ టెక్నీషియన్ (టి.ఎఫ్) గా మార్పుచేసినారు. కానీ ఎన్.ఇ1 నుండి ఎన్.ఇ3 స్కేళ్ళలో నున్న ఉద్యోగుల డిజిగ్నేషన్‌పై నిర్ణయము జరుగలేదు. దానిని యూనియన్‌లు తొందరగా పరిష్కరింప చేయించడానికి చర్చలు జరుగుతున్నవి గ్రహించాలి. ఎల్.ఆర్.నెం. 2-4/2007/రీ-స్ట్రక్చరింగ్/వి.ఒ.ఎల్-II(పి.టి).తేది. 06-09-2018.

9. కారుణ్య నియామకాలపై (సి.జి.ఎ) కార్పోరేటు ఆఫీసు 13-08-2018, 04-09-2018న కొన్ని వివరణలు ఇచ్చినది.

   1. చనిపోయిన అభ్యర్థికి స్వంత ఇల్లు లేనిచో వారి కుటుంబము నివసిస్తున్న ఇంటి యజమాని నుండి రెంట్ రిసిప్టును విధిగా ఇవ్వాలి.
   2. చనిపోయిన వ్యక్తి యొక్క భార్య కాకుండా వారి కుమారుడు 18 సం॥లు నిండలేకుండా యుంటే, 18 సం॥లు నిండిన తర్వాత దరఖాస్తు చేస్తే ఆ సమయాన్ని ఎల్జిబులిటీ సం॥ల నుండి మినహాయిస్తారు. కాని చనిపోయిన వ్యక్తి భార్య కూడా చనిపోతే వారి కుమారుడు మైనార్టీ నుండి మెజర్‌గా అయ్యే కాలాన్ని ఎల్జిబులిటీ సం॥ల నుండి తీసివేయరు.
   3. చనిపోయిన వ్యక్తి యొక్క వారసులు కారుణ్య నియామకానికి దరఖాస్తు చేసుకున్న తర్వాత తిరస్కరించబడితే తిరిగి అప్లై చేయడానికి వీలులేదు. చనిపోయిన వారి సంతానము కాకుండా వారి భార్య తిరిగి దరఖాస్తు చేసినచో దానిని ఫ్రెష్ అప్లికేషన్‌గా గుర్తిస్తారు.

      1. నెం. 273-18/2013/సి.జి.ఎ/ఎస్టాబ్లిష్‌మెంట్-4, తేది. 13-08-2018.
      2. నెం. 273-18/2013/సి.జి.ఎ/ఎస్టాబ్లిష్‌మెంట్-4, తేది. 04-09-2018.

10. ఏ ఉద్యోగికైనా అంగవికలాంగుల సంతానం ఉంటే చైల్డ కేర్ లీవ్ వర్తిస్తుందని డి.ఒ.పి. & టి ఆర్డరును కార్పోరేట్ ఆఫీసు సి.జి.ఎం లందరికి పంపించినది. ఎల్.ఆర్.నెం. 1-33/2012-పి.ఎ.టి.(బి.ఎస్.నెన్.ఎల్)/సి.సి.ఎల్. తేది. 27-08-2018.

11. ఒ.టి.బి.పి., బి.సి.ఆర్. గ్రేడ్-4 ప్రమోషన్‌ల తర్వాత ఎన్.ఇ.పి.పి. వచ్చింది. దాని వల్ల ఇబ్బందులు అందరికి తెలుసు కావున ఎగ్జిక్యూటివ్‌ల ప్రమోషన్ల మాదిరిగా నాన్ ఎగ్జిక్యూటివ్‌లకు కూడా అదే విధమైన ప్రమోషన్ పాలసీ యుండాలని ఎన్.ఎఫ్.టి.ఇ. కేంద్ర యూనియన్ సి.ఎం.డి, డైరెక్టర్ (హెచ్.ఆర్) గార్ల దృష్టికి తీసుకెళ్ళింది.

12. 2017-18 సం॥నికి డిపార్టుమెంటల్ స్కాలర్‌షిప్స్ (టెక్నికల్- నాన్ టెక్నికల్)కు దరఖాస్తులు తేది. 14-10-2018లోగా సమర్పించాలి. అదే విధంగా స్కాలర్ షిప్పుల రెన్యువల్స్‌కు కూడా తేది. 14-10-2018 లోగా అన్ని వివరాలతో దరఖాస్తులు పెట్టాలి. జిల్లా కార్యదర్శులు, బ్రాంచ్ కార్యదర్శులు దీనిని అందరికి తెలియజేయాలని విజ్ఞప్తి.

13. 20-08-2017న టి.టి. పరీక్షలో పాసైన అభ్యర్థులకు 4 వారాల ట్రైనింగ్ 24-09-2018 నుండి 18-10-2018 వరకు ఆర్.టి.టి.సి.లో నిర్వహిస్తారు.

ఉద్యమాభివందనములతో...

ఎ. రాజమౌళి

(ఎ.రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్ / కార్మికుల ఐక్యత - వర్ధిల్లాలి / బి.ఎస్.ఎన్.ఎల్. లాంగ్ లీవ్